# 8

# మన పాపములను గురించి మనం ఏం చేయాలి?

## (4:11-16)

దేవుని పిల్లల జీవితంలో పాపం భయంకర పర్యవసానాలను యిస్తుంది. ఇశ్రాయేలీయులకు పాపం ఏం చేసిందో చూశాము: అది వారి హృదయములను కఠినపరిచింది. అవిశ్వాసులనుగా చేసింది. వాగ్దానం చేయబడిన దేశం చేరుకోకుండా చేసింది. ఇదే సంఘటనలు క్రైస్తవులకు కూడ సంభవిస్తాయి అని హెబ్రీ గ్రంథకర్త పేర్కొంటున్నాడు. ఇశ్రాయేలీయులు చేసిన తప్పులు తన పాఠకులు చేయకూడదని గ్రంథకర్త వారిని హెచ్చరిస్తున్నాడు (11 వ.).

పాపం అంత భయంకరమైనదైతే, దాని గురించి ఏం చేయాలి? ప్రత్యేకించి, దేవుని పిల్లలు తమ పాపముల విషయంలో ఏం చేయాలి? మనం ఇదివరకే రెండవ హెచ్చరికను మొత్తంగా చూశాము (4:1-16). ఈ పాఠములో, ఆఖరి ఆరు వచనములను ధ్యానించి, మీరు, నేను మన జీవితంలోని పాపం విషయంలో ఏం చేయాలన్న విషయం పై రెండు విషయాలను చూద్దాము.

**వాటిని మనం దాచలేము (4:11-13)**

ప్రజలు తమ పాపముల విషయంలో రకరకాలుగా ప్రతిస్పందిస్తారు. కొంతమంది బుకాయించగా, కొంతమంది దానిని విస్మరించారు. మరికొంతమంది వాటికి కారణాలను వెదుకుతారు. ఇంకొంతమంది వాటిని దాచేస్తుంటారు. మన పాపములను దాచివేయడం అసాధ్యం అని హెబ్రీ గ్రంథకర్త వ్రాస్తున్నాడు. వాక్యం వాటిని బయలుపరుస్తుంది (12 వ.). అంతేగాకుండా, మనం పాపం చేసినప్పుడు దేవునికి తెలిసిపోతుంది (13 వ.).

**వాక్యం మన పాపములను బయలుపరుస్తుంది (4:12).**

మొదటిసారి చూచినప్పుడు, 12 మరియు 13 వచనాలు గ్రంథకర్త చెప్తున్న విషయంతో పొంతన లేనివిగా కనబడ్తున్నాయి; కానీ, 14వ వచనంలోని "గనుక" (*gar*) అనే పదం, ఇంతకు ముందు చెప్పబడిన విషయమునకు "ఇది సంబంధించి యుంది అని స్పష్టం చేస్తుంది." ఇశ్రాయేలీయులు *దేవుని వాక్యమును* అనుసరింపలేకపోయారు కాబట్టి వారు పడిపోయారు. మనము వాక్యమును, దాని బోధనకు అంటిపెట్టుకుని లేకపోతున్నట్లయితే మనము అలాగే నాశనమైపోతాము.

నేపథ్యములో "దేవుని వాక్యం" అనేది గ్రంథకర్త భావమును బట్టి పాత నిబంధన లేఖనములను తెలియజేస్తుంది. కానీ ఈ సందేశం దేవుడు బయలుపరచిన లేఖనము అంతటకీ వర్తిస్తుంది. దేవుని వాక్యం ఎంత శక్తివంతమైనదో తెలియజేయుటకు గ్రంథకర్త దృష్టాంత వివరణనిస్తున్నాడు. మొదటిగా, ఇది "సజీవమైనది, బలముగలది." ఇందుకు

గ్రంథకర్త కీర్తన 95ను ఉదహరిస్తున్నాడు. ఇది ఎన్నో శతాబ్దాల క్రితం వ్రాయబడింది. కీర్తన మృతప్రాయంగా లేదు. దీనిలో సజీవ సందేశం ఉంది. "బలము" అనే మాట "శక్తి" (energy)అనే మాట సమానార్థ పదము నుండి వచ్చింది. వాక్యం సజీవమై బలముగలది కాబట్టి ఇది దేవుని ఉద్దేశములను నెరవేరుస్తుంది (చూడు యెషయా 55:11).

దేవుని వాక్యం "రెండంచులుగల ఎటువంటి ఖడ్గము కంటెను వాడిగలది" (12ఎ వ.). దేవుని వాక్యం ఖడ్గముతో పోల్చుతూ ఎన్నో వివరణలను ఇయ్యవచ్చు (చూడు ఎఫెసీయులకు 6:17), కానీ ఈ వచనంలో ఒక వైద్యుడు ఒక రోగి శరీరపు అంతర్భాగాలను చూచేందుకు అతన& దేహాన్ని కోసేందుకు ఉపయోగించే శస్త్రచికిత్స బ్లేడువలె దీన్ని ఊహించండి. అలాగే దాచబడిన పాపమును చూపించేదిగా వాక్యం మనకు కనబడుతుంది.

దేవుని వాక్యం – రెండంచుల వాడిగలదై – "ప్రాణాత్మలను కీళ్లను, మూలుగను విభజించునంతమట్టుకు దూరుచు ..." (12బి వ.). ప్రాణం మరియు ఆత్మల మధ్య భేదమును వర్గీకరించడానికి తత్వవేత్తలు కష్టపడుతూ గ్రంథకర్త కీళ్ళను, మూలుగను కూడా ఎందుకు ఈ జాబితాలో చేర్చాడోయని ఆశ్చర్యపోయారు. ఒక వ్యక్తి అంటే, "ప్రాణం, ఆత్మ, శరీరం" [ఇందులోనే కీళ్ళు, మూలుగు ఉంటాయి] అనువాటి కలయిక అన్న వాక్య సత్యమును గ్రంథకర్త పేర్కొనియుండవచ్చు (1 థెస్సలొనీకయులకు 5:23). అంటే, దేవుని వాక్యం ఒక పరిపూర్ణ వ్యక్తిని శోధిస్తుంది అని దీని అర్థము. యథార్థ హృదయముతో మనం వాక్యమును పరిశీలించినట్లయితే మనం ఎలా ఉన్నామో చూడగలుగుతాము (యాకోబు 1:22–25).

"కాబట్టి వాక్యం *హృదయము యొక్క* తలంపులను ఆలోచనలను శోధించుచున్నది" (12సి వ.; నొక్కి చెప్పింది నాది). ఇశ్రాయేలీయులు అరణ్యములో రాలిపోవడానికి కారణం హృదయ సమస్యే! వాక్యపు వెలుగులో మన జీవితాలను పోల్చినప్పుడు, మన హృదయం బయలుపరచబడుతుంది.

**మనం పాపం చేసినప్పుడు దేవునికి తెలిసిపోతుంది (4:13).**

దేవుని వాక్యం నుండి దేవునివైపు గ్రంథకర్త విషయమును మళ్ళిస్తున్నాడు. దేవుని వాక్యం, ఆయన ప్రత్యక్షత, రెండింటిని మనం వేరుచేయలేము.

ఎవరూ దేవునినుండి దాగుకొనలేరని వాక్యం చెప్తుంది: "ఆయన దృష్టికి కనబడని సృష్టము ఏదియు లేదు" (13ఎ వ.). దేవునికి సమస్తము తెలుసు. దేవుని కన్నులకు సమస్తము తేటగానున్నవి (13బి వ.). "అన్నియు నగ్నముగానున్నవి" అని KJVలో చెప్పబడింది. ఇది గ్రీకు రూపం యొక్క అక్షరార్థ భావము. ఒక వ్యక్తి తన శరీరం మీదనున్న దోషములను కప్పుకొనుటకు అన్ని రకముల ప్రయత్నములను చేసిన వ్యక్తిగా ఊహించండి.[1] తరువాత అతడు దుస్తులన్నీ తీసివేయబడినప్పుడు ప్రతి దోషము బట్టబయలయినట్లు ఊహించండి. బయట మనం మతపరంగా ఎంత ఆడంబరాలు చేసినా, *నిజంగా* మనమేంటో దేవుడు చూస్తున్నాడు.

"దేవుని కన్నులకు సమస్తమును మరుగులేక తేటగా ఉన్నది" (13సి వ.). "మనం లెక్క అప్పజెప్పవలసిన వానికి" అని NIVలో ఉంది. మన గురించి సమస్తము దేవునికి తెలుసు. ఒక రోజున విమర్శ నిమిత్తం మనం ఆయన ఎదుట నిలుచుంటాము. అప్పుడు మనం చెప్పిన, చేసిన వాటి గురించి లెక్క అప్పచెప్పవలసియున్నాము. మనం మన పాపములను బట్టి

పశ్చాత్తాపం చెంది మన జీవితములను మార్చుకోవాలన్నది ఇక్కడ ఇయ్యదగిన ముగింపు!

### మన పాపములను ఒప్పుకొని, కృప కొరకు యేసువైపు తిరగాలి (4:14-16)

మన పాపములను దాచిపెట్టలేకపోతే వాటి విషయంలో మనం ఏంచేయాలి? మనం వాటిని గుర్తించి ఒప్పుకొని, కృపకొరకు యేసు వైపు తిరగాలి. కృపగలిగిన ప్రధాన యాజకుడైన యేసును గురించిన అద్భుత సత్యములు 14 నుండి 16 వచనములలో పేర్కొనబడ్డాయి. హెచ్చరిక భాగం ముగింపు మరియు యేసు మన ప్రధాన యాజకుడు అన్న విషయ బోధనకు ఉపోద్ఘాతములకు ఈ మూడు వచనములు ఒక వంతెనెగా ఉపకరిస్తున్నాయి. యేసు మన ప్రధాన యజకుడు కాబట్టి "మనము ఒప్పుకొనిన దానిని గట్టిగా చేపట్టుదము" అని 14వ వచనం తెలియజేస్తుంది. అంటే, మనం బాప్తిస్మమునకు ముందు యేసు క్రీస్తేనని మనం ఒప్పుకొనిన ఒప్పుకోలును గట్టిగా చేపట్టాలి (చూడు అపొస్తలుల కార్యములు 8:35-38; KJV). ఆ ఒప్పుకోలును విడువకుండా చేపట్టినట్లయితే, మనమిక ఆయన్ను విడువము. ఆయన్ను అనుసరించుటలో వెనుదీయము.

### సహానుభము కలిగిన ప్రధాన యాజకుడు మనకున్నాడు (4:15).

"మన ప్రధాన యాజకుడు మన బలహీనతలయందు మనతో సహానుభవము లేనివాడు కాడు గాని, సమస్త విషయములలోను మనవలెనే శోధింపబడినను, ఆయన పాపము లేనివాడుగా ఉండెను" అని 15వ వచనం చెప్తుంది. గ్రీకుల దేవతలు ఆ వ్యక్తులు. వీరికి ఏ భావములు కూడా ఉండేవి కావని కొంతమంది గ్రీకు తత్వవేత్తలు బోధిస్తుండేవారు అంతేగాక, వారు పాపరహితులు అని ఎవరూ నమ్మేవారు కారు. గ్రీకు పురాణాల ప్రకారం, దేవతలు ఒలింఫస్ పర్వతము మీదికి దిగి వచ్చినప్పుడు మనుష్యుల కంటే నీచంగా వారు ప్రవర్తించారు. అయితే, తన అనుచరులు దేన్ని అనుభవించారో దాన్ని అనుభవించుటకు దైవత్వము కలిగి మనుష్యులతో సహనుభవము కలిగిన పాపరహితుడైన ప్రధాన యాజకునితో పోల్చుటకు గ్రీకు పురాణాల్లో సరియైన వారెవరూ లేరు.

### మనం ధైర్యముతో ఆయనను చేరవచ్చు (4:16).

"గనుక మనము కనికరింపబడి సమయోచితమైన సహాయముకొరకు కృప పొందునట్లు ధైర్యముతో కృపాసనమునొద్దకు చేరుదము" (16ఎ వ.). ఒక రోజున యేసుని సింహాసనము తీర్పు సింహాసనం అవుతుంది. కానీ ఈనాడు దేవుని నమ్మకస్థులైన పిల్లలకు ఇది "కృపాసనము" అనగా కృపతో నిండియున్న, "కృపతో అలంకరింపబడియున్న సింహాసనము."

"మనము కనికరింపబడి సమయోచితమైన సహాయము కొరకు కృప పొందునట్లు" (16ఎ వ.). మనము ఆయన్ను సమీపించాలి. రక్షింపబడుటకు కనికరం, కృప మనకు కావాలి. మనకు రక్షణలో నిలిచియుండుటకు కనికరం, కృప కావాలి. "సమయోచిత సహాయం" అనే పదమును "సమయానుసార సహాయం" అని కూడా చెప్పవచ్చు. మనలను అర్థం చేసుకునే దేవున్ని బట్టి మనమాయన్ను స్తుతించాలి. సమయానుసార సహాయాన్ని బట్టి మనమాయన్ను స్తుతించాలి.

మన పాపములను బట్టి మనం ఏం చేయాలి? మనం వాటిని దాచియుంచలేమని ఎరిగి,

వాటిని బట్టి పశ్చాత్తాపపడి విధేయత, నమ్మకముతో యేసువైపు తిరగాలి (5:8, 9; మార్కు 16:15, 16). కనికరం నిమిత్తం ఆయన్ను శరణువేడుకోవాలి. నమ్మకస్థులైన క్రైస్తవులుగా, మనం కొన్నిసార్లు నిరుత్సాహపడవచ్చు. అటువంటప్పుడు, "సమయానుసార సహాయాన్ని" అందించే యేసు నొద్దకు ప్రార్థన ద్వారా మనం చేరుకోవాలి.

---

సుచన

[1]మేముంటున్న ప్రాంతంలో, యిలా చేయుటకు ఒక వ్యక్తి ఎత్తుగ కనబడాలంటే, బూట్లు ధరించడం, చక్కగా కనబడుటకు మంచి చక్కని దుస్తులను ధరించడం, ముఖ సౌంధర్యాన్ని మార్చుకొనుటకు నైపుణ్యం గల మేకప్‌ను వాడడం వంటివి చేస్తారు. మీ ప్రాంతంలో అనుసరించే పద్దతులను మీరు తెలియజేయండి.